క్లుప్తంగా

పులి జైపాల్‌కు డాక్టరేట్



తెయూ(డిచ్‌పల్లి): తెలంగాణ యూనివర్సిటీ బిజినెస్ మేనేజ్‌మెంట్(ఎంబీఏ) విభాగంలో పరిశోధకుడు పులి జైపాల్ పీహెచ్‌డీ సాధించారు. తెయూ ఎంబీఏ హెచ్‌వోడీ అపర్ణ పర్యవేక్షణలో 'ఇంపాక్ట్ ఆఫ్ ఫర్ఫార్మెన్స్ ఫారిన్ డైరెక్ట్ ఇన్వెస్ట్‌మెంట్ ఆన్ ఫైనాన్సియల్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ కంపెనీస్ ఇన్ ఇండియా – ఎ సెలెక్ట్ స్టడీ' అనే అంశంపై జైపాల్ పరిశోధన గ్రంథం సమర్పించారు.

డైరీ ఆవిష్కరణ



ఇందూరు(నిజామాబాద్ అర్బన్): తెలంగాణ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్స్ నూతన సంవత్సర డైరీని జిల్లా అటవీ శాఖ అధికారి వికాస్ మీనా తన చాంబర్‌లో శుక్రవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎఫ్‌డీవోలు రామ్ కిషన్, భవానీ శంకర్, రేంజ్ ఆఫీసర్లు శ్రీనివాస్, ఎంవీ నాయక్, పద్మారావు, రాజేశ్వర్ రెడ్డి, రవీందర్, హిమచందన తదితరులు పాల్గొన్నారు.

దంత వైద్యశిబిరం



మోపాల్(నిజామాబాద్‌రూరల్): నగరశివారులోని బోర్గాం(పి) జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో డాక్టర్ శ్రీను నాయక్ డెంటల్ ఆస్పత్రి ఆధ్వర్యంలో రూరల్ ఎమ్మెల్యే, ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్ జన్మదినం సందర్భంగా శుక్రవారం ఉచిత దంత వైద్యశిబిరాన్ని నిర్వహించారు. పాఠశాలలోని 250 మంది విద్యార్థులకు పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారని హెచ్‌ఎం శ్రీకాంత్ తెలిపారు.

పోలీస్‌స్టేషన్ తనిఖీ



ఇందల్వాయి: ఇందల్వాయి పోలీస్ స్టేషన్‌ను వార్షిక తనిఖీలలో భాగంగా శుక్రవారం నిజామాబాద్ పోలీస్ కమిషనర్ కేఆర్ నాగరాజు తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు. పోలీస్ స్టేషన్‌లోని రికార్డులను క్షుణ్ణంగా తనిఖీలు చేశారు. సంతృప్తి వ్యక్తం చేశారు. విధులు సక్రమంగా నిర్వహించిన సిబ్బందిని అభినందించారు. కార్యక్రమంలో నిజామాబాదు డివిజన్ ఏసీపీ కిరణ్‌కుమార్, డిచ్‌పల్లి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ మోహన్, తదితరులు ఉన్నారు.

ధర్నాను విజయవంతం చేయాలి



సిరికొండ: పోడు భూముల పట్టాల కోసం ఈనెల 20న హైదరాబాద్‌లో ఇందిరాపార్కు వద్ద నిర్వహిస్తున్న మహాధర్నాను విజయవంతం చేయాలని అఖిల భారత రైతు కూలీ సంఘం ఆర్మూర్ డివిజన్ కార్యదర్శి కార్ల్‌మార్క్స్ కోరారు. మండల కేంద్రంలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. పోడుదారులకు పట్టాలు ఇవ్వకుండా సీఎం కేసీఆర్ మోసం చేస్తున్నారని ఆరోపించారు. న్యూడెమోక్రసీ భీమ్‌గల్ సబ్ డివిజన్ కార్యదర్శి బాలయ్య, కృష్ణ, సాయన్న తదితరులు పాల్గొన్నారు.

వీధి దీపాలు ప్రారంభం



నిజామాబాద్‌నాగారం: నగరంలోని 26వ డివిజన్ కోటగల్లీలో వీధి దీపాలకు ఏర్పాటు చేసిన స్ట్రిప్ లైటింగ్‌ను బటన్ నొక్కి శుక్రవారం నగర మేయర్ నీతూకిరణ్ ప్రారంభించారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ బంటు వైష్ణవి, బీఆర్ఎస్ నగర అధ్యక్షులు సిర్ప రాజు, కాలనీవాసులు పాల్గొన్నారు.

శివరాత్రికి సర్వం సిద్ధం



నగరంలో విద్యుత్ వెలుగుల్లో శంభుని ఆలయం

మహా శివరాత్రి ఉత్సవాలకు నిజామాబాద్ అర్బన్, రూరల్ పరిధిలోని శివాలయాలు అందంగా ముస్తాబయ్యాయి. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆయా ఆలయాల కమిటీల ఆధ్వర్యంలో వసతులు ఏర్పాటు చేశారు. పండుగ సందర్భంగా మార్కెట్లు సందడిగా మారాయి. ప్రజలు పూజా సామగ్రి, పండ్లు కొనేందుకు శుక్రవారం బారులు తీరారు. అలాగే ప్రభుత్వం కూడా ప్రముఖ ఆలయాలకు వచ్చే భక్తుల సౌకర్యార్థం ఆర్టీసీ బస్సుల సంఖ్యను కూడా పెంచింది.

– సాక్షి నెట్‌వర్క్



జక్రాన్‌పల్లి మండలం కలిగోట్‌లో ముస్తాబైన పుట్ట శివాలయం



నందిగుట్ట శివాలయం



లొంకలోని రామలింగేశ్వరస్వామి ఆలయం



గాంధీచౌక్‌లో పండ్లు కొనుగోలు చేస్తున్న ప్రజలు

ఘనంగా 'బాజిరెడ్డి' బర్త్‌డే



బాజిరెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న రూరల్ నియోజకవర్గ సొసైటీ చైర్మన్లు



డిచ్‌పల్లి మానవత సదన్‌లో చిన్నారులతో కలిసి జన్మదినం జరుపుకుంటున్న బాజిరెడ్డి గోవర్ధన్

సాక్షి నెట్‌వర్క్ :నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే, ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్ జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. బోర్గాం (పి)లోగల లక్ష్మీ గణపతి ఆలయం, సుబ్రమణ్య స్వామి ఆలయంలో కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. బాజిరెడ్డి పుట్టిన రోజు పురస్కరించుకుని క్యాంపు కార్యాలయంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటుచేశారు. ధర్పల్లి జెడ్పీటీసీ బాజిరెడ్డి జగన్ రక్తదానం చేసి ప్రారంభించారు. బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు నియోజకవర్గవ్యాప్తంగా కేక్‌లు కట్ చేసి ఒకరికొకరు తినిపించుకున్నారు. పండ్లు పంపిణీ చేశారు. అభిమానులు గజమాలలతో వచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్సీ వీజీ గౌడ్, జెడ్పీ చైర్మన్ దాదన్నగారి విఠల్‌రావు, వైస్ చైర్‌పర్సన్ రజిత యాదవ్, నగర మేయర్ దండు నీతూకిరణ్, నుడా చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, డీసీఎంఎస్ చైర్మన్ సాంబారి మోహన్, నియోజకవర్గ ఎంపీపీలు, జెడ్పీటీసీలు, డీసీసీబీ డైరెక్టర్లు, సొసైటీ చైర్మన్లు, సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, అధికారులు, అనధికారులు, పోలీసులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలియజేశారు.

బీఆర్ఎస్ మరాఠీ పాట ప్రతుల ఆవిష్కరణ

డిచ్‌పల్లి: మహారాష్ట్రలోని బిలోలి పట్టణానికి చెందిన డాక్టర్ లక్ష్మీకాంత్ గోవిందరావు కల్మూరే బీఆర్ఎస్ పార్టీపై మరాఠీలో పాటను రచించి పాడారు. ఈ పాటకు సంబంధించిన ప్రతులను డిచ్‌పల్లి మండల కేంద్రంలోని మానవతా సదన్‌లో శుక్రవారం ఆర్టీసీ చైర్మన్, రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, సీఎం కేసీఆర్ లక్ష్యం, బీఆర్ఎస్ పార్టీకి సంబంధించిన అంశాలు అన్నీ ఈ పాటలో ఉన్నాయన్నారు. గోవింద్ రావును బాజిరెడ్డి ప్రత్యేకంగా అభినందించారు.



ఆవిష్కరిస్తున్న బాజిరెడ్డి గోవర్ధన్

రోడ్డు మరమ్మతులకు నిధులు మంజూరు

సిరికొండ: కొండూర్ గ్రామం నుంచి పీసరగుట్ట తండా వరకు గల రోడ్డు మరమ్మతులకు నిధులను ఆర్టీసీ చైర్మన్, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ మంజూరు చేశారు. ఎస్‌డీఎఫ్ నిధుల నుంచి రూ.5 లక్షలు మంజూరు చేశారు. నిధుల మంజూరు పత్రాన్ని ఆయన గ్రామస్తులకు అందజేశారు.

శాంతిభద్రతలకు సహకరించాలి



మాట్లాడుతున్న ఏసీపీ కిరణ్‌కుమార్



ఆలయాన్ని పరిశీలిస్తున్న ఎస్సై నర్సింలు

సిరికొండ: గ్రామాల్లో శాంతిభద్రతల సమస్య తలెత్తకుండా ప్రజలు సహకరించాలని నిజామాబాద్ ఏసీపీ కిరణ్‌కుమార్ అన్నారు. మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌ను ఏసీపీ శుక్రవారం తనిఖీ చేశారు. స్టేషన్‌లో రికార్డులను పరిశీలించి, కేసుల నమోదు వివరాలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. గ్రామాభివృద్ధి కమిటీలు పెత్తనం చెలాయించవద్దని సూచించారు. నేరాల నియంత్రణకు పోలీసులకు సహకారం అందించాలన్నారు. గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఎస్సై నర్సింలుకు సూచనలు చేశారు. సీఐ సైదా ఉన్నారు.

భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడండి

సిరికొండ: దైవ దర్శనానికి వచ్చే భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేయాలని ఎస్సై నర్సింలు, ఆలయ కమిటీ సభ్యులకు సూచించారు. మండలంలోని లొంక ఆలయాన్ని ఎస్సై శుక్రవారం సందర్శించారు. ఆలయంతో పాటు పరిసరాలు, పార్కింగ్ స్థలాన్ని ఆయన పరిశీలించారు. జాతర ఏర్పాట్లపై ఆరా తీశారు. పలు సూచనలు చేశారు.

సీఎం జన్మదిన వేడుకలు



సాక్షి నెట్‌వర్క్ : సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ప్రభుత్వాసుపత్రుల్లో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. పలు చోట్ల కార్యకర్తలు రక్తదానం చేశారు. మొక్కలు నాటారు.

స్లాటర్ హౌజ్ పరిశీలన



నిజామాబాద్‌నాగారం: నగరంలోని 11వ డివిజన్‌లోని బాబాన్‌సాహెన్‌పడి కాలనీలో ఉన్న స్లాటర్ హౌజ్‌ను మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ అలీం శుక్రవారం తనిఖీ చేశారు. కాంగ్రెస్ మైనార్టీ సెల్ జిల్లా నాయకులు సయ్యద్ ఖైసర్ ఆధ్వర్యంలో డిప్యూటీ కమిషనర్‌కు ఇటీవలే ఫిర్యాదు చేయడంతో శుక్రవారం ఆయన పరిశీలించారు. స్లాటర్‌హౌజ్ అపరిశుభ్రంగా ఉండడం చూసి కాంట్రాక్టర్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయాలన్నారు. తక్షణమే మార్పు రావాలని లేకుంటే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. చికెన్‌వ్యర్థాలతో వచ్చిన వాహనానికి జరిమానా విధించారు.

టేబుల్ టెన్నిస్ విజేతలకు అభినందనలు



నిజామాబాద్‌నాగారం: నగరంలోని ఆఫీసర్స్ క్లబ్‌లో జరిగిన టేబుల్ టెన్నిస్ పోటీల్లో గెలిచిన విజేతలకు జిల్లా పరిషత్ చైర్మన్ దాదన్నగారి విఠల్‌రావు శుక్రవారం ప్రత్యేకంగా అభినందించారు. అండర్-14, 17, 19 బాలబాలికలకు పోటీలు నిర్వహించగా గెలిచిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు డాక్టర్ బాపురెడ్డి, శంకర్, డాక్టర్ సుమన్, వినయ్‌సాగర్, ముఖీద్ ఖురేషి తదితరులు పాల్గొన్నారు.

సేవా సమితి నూతన కార్యవర్గం

నిజామాబాద్‌నాగారం: శ్రీలక్ష్మి చేయూత సేవా సమితి నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా వంగల రమణాచారి, కోశాధికారిగా చిలుముల భూషణ్‌చారి, ప్రధాన కార్యదర్శిగా అలువాల లక్ష్మణ్, ఉపాధ్యక్షులుగా చెన్నోజీ బాలరాజ్, తదితరులు ఎన్నికయ్యారు.

కమ్యూనిటీ హాల్‌కు నిధులు మంజూరు

మోపాల్(నిజామాబాద్‌రూరల్): నగర శివారులోని బోర్గాం(పి)లో గల సుబ్రహ్మణ్య స్వామి ఆలయ కమ్యూనిటీహాల్ నిర్మాణానికి రూ. 4 లక్షలను ఎమ్మెల్సీ వీజీ గౌడ్ మంజూరు చేశారు. ఈ మేరకు శుక్రవారం తన నివాసంలో నిధుల మంజూరు పత్రాన్ని ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. కమ్యూనిటీహాల్ నిర్మాణానికి నిధులు మంజూరు చేసినందుకు ఎమ్మెల్సీకి ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. డీసీసీబీ డైరెక్టర్ చంద్రశేఖర్‌రెడ్డి, నుడా డైరెక్టర్ అభిలాష్‌రెడ్డి, ఆలయ కమిటీ అధ్యక్షుడు పల్లె శ్రీనివాస్, నాయకులు సర్సారెడ్డి పాల్గొన్నారు.



నిధుల మంజూరు పత్రాన్ని అందజేస్తున్న ఎమ్మెల్సీ వీజీ గౌడ్

కొత్త యాక్టీవా హెచ్ స్మార్ట్ విడుదల

నిజామాబాద్ సిటీ: మార్కెట్‌లో కొత్త యాక్టీవా హెచ్ స్మార్ట్ శుక్రవారం సాయిరాం హోండా సీఎండీ దినేష్‌రెడ్డి ఆవిష్కరించారు. సాయిరాం హోండా 20వ వార్షికోత్సవం సందర్భంగా వాహనాన్ని ప్రారంభించి మాట్లాడారు. నూతనంగా మార్కెట్‌లోకి విడుదల చేసిన యాక్టీవా హెచ్ స్మార్ట్‌కు కొత్త ఫీచర్లు ఉన్నాయన్నారు. చోరీకి గురికాకుండా యాంటీ థెఫ్ట్ సిస్టమ్ ఉందని, స్మార్ట్‌కీ సదుపాయం, తదితర విశిష్టతలు ఉన్నాయని తెలిపారు. వాహనాన్ని రిమోట్‌తో స్టార్ట్ చేయవచ్చని, అలాగే పార్కుచేసి ఉన్న వాహనాన్ని రిమోట్ పద్ధతిలో గుర్తించవచ్చని తెలిపారు. సీఈవో నల్లా స్రవంతిరెడ్డి, షో రూం మేనేజర్ ప్రకాష్‌రావు పాల్గొన్నారు.



కొత్త యాక్టీవాతో సీఎండీ దినేష్ రెడ్డి, తదితరులు

కంటి వెలుగు శిబిరం ప్రారంభం

డిచ్‌పల్లి: నడిపల్లి తండాలో శుక్రవారం కంటివెలుగు శిబిరాన్ని ఎంపీవో నిట్టు కిషన్‌రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కంటి సమస్యలు లేని తెలంగాణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న కంటి వెలుగు శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. డాక్టర్ వరలక్ష్మి, డాక్టర్ ప్రకాశ్‌లు శిబిరంలో ప్రజలకు కంటి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి కంటి అద్దాలు అందజేశారు. సర్పంచ్ బదావత్ ప్రమీల, మండల ఆరోగ్య విస్తీర్ణాధికారి వై.శంకర్, తదితరులున్నారు.



పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ వరలక్ష్మి

మరోసారి అవకాశం కల్పించండి

– కలెక్టర్‌కు ఎండీఏ నిర్వాహకురాలి వినతి

నిజామాబాద్‌నాగారం: మధ్యాహ్న భోజన కార్మికురాలిని అకారణంగా తొలగించారని, తిరిగి అవకాశం కల్పించాలని సీఐటీయూ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతుకు విన్నవించారు. గత ఏడాది నవంబర్‌లో బిల్లు రాకపోవడంతో యూనియన్ పిలుపు మేరకు మాక్లూర్ మండలం గుత్ప గ్రామానికి చెందిన ఏజెన్సీ నిర్వాహకురాలు జమున మధ్యాహ్న భోజనం బంద్ చేశారని తెలిపారు. ఎటువంటి సమాచారం లేకుండా సంబంధిత పాఠశాల హెడ్‌మాస్టర్ ఆమెను తొలగించారన్నారు. ఏళ్ల తరబడిగా పనిచేసిన కార్మికురాలికి న్యాయం చేయాలని విన్నవించారు.



కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న నేతలు

తెలంగాణ లీ మార్షల్ ఆర్ట్స్‌కు 14 పతకాలు

నిజామాబాద్‌నాగారం: ఇటీవల ఒకినవా మార్షల్ ఆర్ట్స్ కరీంనగర్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంటర్ స్టేట్ కరాటే ఛాంపియన్‌షిప్‌లో నిజామాబాద్ నగరానికి చెందిన 'తెలంగాణ లీ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ' విద్యార్థులకు 14 పతకాలు వచ్చాయి. ఇందులో స్పారింగ్, కటాస్ విభాగాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి 14 మంది విద్యార్థులు మెడల్స్ సాధించినందుకు శుక్రవారం అకాడమీ ప్రెసిడెంట్ ఎడ్ల వెంకటేష్ ప్రత్యేకంగా అభినందించారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	57,850	వెండి (కిలో)	69,400
22 క్యారెట్స్	53,326		

– నిజామాబాద్ బిజినెస్

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	16	25	క్యాప్సికం	35	50
బెండకాయ	50	80	గాజరుగడ్డ	20	40
బీరకాయ	50	60	పచ్చిమిర్చి	25	40
దొండకాయ	30	50	దోసకాయ	20	40
బీర్నిసుకాయ	25	50	ఆలుగడ్డ	20	40
కాకరకాయ	35	50	గోబిగడ్డ	10	20
వంకాయ	15	30	గోబిపువ్వు	20	40
పాలకూర	15	30	బీట్‌రూట్	20	40
మెంతికూర	15	30	గోరు చిక్కుడు	50	70
కొత్తిమీర	20	40	చిక్కుడుకాయ	25	50
పుదీనా	40	60			

– ఇందూరు

మాంసం ధరలు (రూ.)

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్స్‌డ్	220
		లైవ్	180
స్కిన్‌లెస్	260	మటన్	750

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లీష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏపియన్)
స్క్రీన్-1- సార్- 10.30,1.30,4.30,7.30 10.20
స్క్రీన్-2- షెహజ్ -(హింది)-10.40, 4.40,7.40
ఓ అంటవా మావో-1.30
అంటమన్ అయిడ్ దే వే -10.40
స్క్రీన్-3- అంటమన్ అయిడ్ దే వే -10.40 ,4.40
వినరో భాగ్యము విష్ణు కథ-1.30,7.40,10.30
పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)
స్క్రీన్-1- అంటమన్ అయిడ్ దే వే-3డీ- 10.50, 1.40, 4.50,7.40,10.30
స్క్రీన్-2 - సార్-10.10,4.00,7.00,10.00
రైటర్ పద్మభూషణ్-1.20
స్క్రీన్-3- షెహజ్ -(హింది)- 10.00,4.10,7.20,10.30
స్క్రీన్-4- వినరో భాగ్యము విష్ణు కథ -10.15, 4.30,10.45
పఠాన్ -(హింది)-1.15 7.30
దేవి — సార్
నటరాజ్ — అంటమెన్(తెలుగు)
లలితామహల్ — వాల్తేరు వీరయ్య
శ్రీదేవి — దేశం కోసం
విజయ్ — వినరో భాగ్యము విష్ణు కథ